01ATP04FFF_01ATP04FFF.qxd 04-02-2024 PM 11:29 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 05 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

బిసిల ద్రోహి వైసీపీ పార్టీకి బుద్ధి చెప్పండి

- ఈ ఐదేళ్లలో బీసీలు అనుభవించిన కష్టాలు వర్ణనాతీతం
- తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే బిసిలకు న్యాయం
- జయహో బిసి సభలో మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాలసునీత, బిసి నేతలతో మాజీ మంత్రి పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిసిలు పడ్డ ఇబ్బందులు ఇన్ని కాదని, ఇప్పుడు ఆ పార్టీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి, జయహో బిసి సభలు అట్టహాసంగా సాగాయి. ఆదివారం, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున బిసిలు ర్యాలీ నిర్వహించారు. హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు రంగయ్య ఆధ్వర్యంలో బిసి సభ నిర్వహించారు. ముందుగా, చెన్నేకొత్తపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మంత్రి పరిటాల సునీతతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీగా తరలివచ్చిన కార్యకర్తల నడుఏమ సభ జరిగింది. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. మొదటి నుంచి బిసిల పక్షపాతిగా పరిటాల రవి పేరు తెచ్చుకున్నారన్నారు. బిసిలకు ఏ కష్టం వచ్చినా ఆయన ముందు ఉండేవారన్నారు. చాలా ప్రాంతాల్లో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో పరిటాల రవి అండగా నిలిచి వారికి సహకారం అందించారని గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి బిసిలకు అత్యధిక ప్రాధాన్యతమిస్తోందని సునీత అన్నారు. బిసిల కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టం తీసుకొస్తామని సునీత అన్నారు. ఎన్నికలకు ఇక ఎన్నో రోజులు లేవని ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. ముఖ్యంగా ఈ ప్రభుత్వంలో బాధింపబడ్డ బీసీలంతా గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని సునీత అన్నారు. ఎన్నికల వరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని ఆ తర్వాత ప్రజలకు మంచి చేసే ప్రజా ప్రభుత్వం స్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

10 మందికి సహాయం చేయలేని వ్యక్తి వైసీపీ అభ్యర్థి

- కుల, మతాలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు - మైనార్టీ సోదరులు ఆలోచన చేసుకోవాలి
- బిడి కార్మికుల జీవితాల్లో మార్పులు తీసుకొస్తాం - ముఖ్యమంత్రిని బంగాళా ఖాతంలో కలిపితేనే అభివృద్ధి
- వచ్చే ఎన్నికల్లో అధికారం టీడీపీదే - సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

కనీసం పార్టీ జెండా మోయనటువంటి వ్యక్తి పట్టు మని పదిమందికి సహాయం చేయనటువంటి వ్యక్తిని వైసీపీ అభ్యర్థిగా పెడుతున్నారంటే ప్రజలు తొక్కోళ్లు, ఓట్లు వేస్తారులే అని అనుకుంటున్నారని ప్రజలు ఆలోచన చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని నిజాంవలి కాలనీలోని 13, 14, 17 వార్డులకు చెందిన వైకాపాకు చెందిన 150 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారందరికీ కందికుంట వెంకట ప్రసాద్, పవన్‌కుమార్‌రెడ్డిలు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. గతటిడిపి ప్రభుత్వ హయాంలో నిజాం వలి కాలనీలో ముగ్గురు టిడిపి అభ్యర్థులను గెలిపించారని, నా మీద మాత్రం చిన్న చూపు చూశారని, నొప్పి ఉండవచ్చు. కానీ పట్టించుకోలేదన్నారు. ప్రజల్లో గౌరవం, వారి జీవితా ల్లో మార్పు తీసుకురావడానికి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా పేదలు నివశిస్తుంటారని, తమ వంతుగా సహాయ సహకారాలు అందించామని గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర చరిత్రలో ఏనాడూ లేని విధంగా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం వద్ద మున్సిపాలిటీలకు 2వేల కోట్లు తీసుకొచ్చారన్నారు. ఈ నిధులతో మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించామన్నారు. 14వ ఆర్థిక సంఘం నిధులు మిగిలి ఉంటే తర్వాత వచ్చిన ప్రభుత్వం రోడ్డు నిరార్మణాలు చేపట్టిందన్నారు. నమస్కరిస్తుంటే తిరస్కరిస్తున్నారని, ఈసారైనా నమస్కారానికి డబుల్ నమస్కారం చేయాలన్నారు. పేదకుటుంబాలకు కష్టం వచ్చినప్పుడు తనతోపాటు మా పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ముందుండి అండగా నిలబడుతు న్నామన్నారు. నాలుగున్నర సంవత్సర కాలంలో ఈ ప్రాంతంలో నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు వైకాపా ప్రసబుత్వం చేసింది శూన్యమన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. జగన్‌మోహ న్‌రెడ్డి ఒక్కటే నమ్ముతున్నాడు. డబ్బులు ఇస్తే ఓట్లు వేస్తారన్న భ్రమలో ఉన్నారు. ఆయనలో ఎంత అహంకారం ఉందో అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

మిగతా 4లో...

అనంత టీడీపీ టికెట్లపై వీడని చిక్కుముడి

- మరోవారం తర్వాతే అభ్యర్థుల మొదటి జాబితా
- నేతలు విజయవాడలో తిష్ట
- ఎవరిని కలవని చంద్రబాబు
- కార్పోరేట్ తరహాలో అభ్యర్థుల ఎంపిక కసరత్తు
- తేలని జనసేన స్థానాలు



అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శాసనసభ, లోక్ సభ స్థానాలకు తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థుల ఎంపిక కసరత్తు కొనసాగుతూనే ఉంది. ఏ స్థానానికి ఎవరన్నది ఖరారు చేసే విషయంలో అంతులేని జాప్యం జరుగుతోంది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు గత కొద్ది రోజులుగా హైదరాబాద్, తాడేపల్లిలో తిష్టవేసి అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తున్నారు. టికెట్లు ఆశించే అభ్యర్థులు హైదరాబాదు, విజయవాడలోని లాడ్జిల్లో తిష్టవేసి ప్రయత్నాలు చేసేవారు కూడా ఉన్నారు. అయితే అభ్యర్థులు ఎవరినీ కలవకుండా ఆయా జిల్లాల్లో ముఖ్య నేతల సూచనలు, సలహాలు, ప్రతిపాదనలు కూడా తీసుకోకుండా తనదైన శైలిలో సర్వే నివేదికల ఆధారంగా అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. కార్పోరేట్ తరహాలో అభ్యర్థుల ఎంపికకు వివిధ సర్వే ఏజెన్సీల ప్రతినిధులతో సమాలోచనలు చేస్తూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముందుకెళ్తున్నట్లు సమాచారం. టిడిపి, జనసేన పొత్తులో భాగంగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో కూడా చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఆదివారం తాడేపల్లిలోని చంద్రబాబు నివాసంలో రెండుసార్ల పవన్ కళ్యాణ్ సమావేశం కావడం విశేషం. పొత్తులో భాగంగా జనసేన దాదాపు 25 అసెంబ్లీ, 3 పార్లమెంటు స్థానాలు అడుగుతున్నట్లు సమాచారం. బిజెపి కూడా ఐదు ఎంపి స్థానాలు, 9 అసెంబ్లీ స్థానాల సీట్లు అడిగినట్లు తెలియవచ్చింది. అయితే బిజెపి కేంద్ర నాయకత్వం నుంచి పొత్తుల విషయంలో స్పష్టత రాకపోవడంతో సందిగ్ధ పరిస్థితి నెలకొందని టిడిపి, జనసేన తరపున పోటీ చేసే స్థానాలకు ఇటు చంద్రబాబు, అటు పవన్ కళ్యాణ్ దృష్టి కేంద్రీకరించి సమాలోచనలు జరుపుతున్నట్లు కొన్ని స్థానాలపై స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. రాబోయే 10, 11 తేదీల్లో టిడిపి, జనసేన తరపున బరిలో దిగే అభ్యర్థుల మొదటి జాబితా ప్రకటించే అవకాశం కనిపిస్తోందని విశ్వసనీయ వర్గాల సమాచారం. 5, 6 తేదీల్లో మొదట ప్రకటించాలని చూసినా అభ్యర్థుల ఎంపిక కసరత్తు ముందుకు సాగనందున మరోవారం రోజుల పాటు అభ్యర్థుల జాబితా అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అనంతపురం జిల్లాకు సంబంధించి మొదటి జాబితాలో ధర్మవరం, శింగనమల, అనంతపురం, కళ్యాణదుర్గం లాంటి అసెంబ్లీ స్థానాలు లాంటివి ఉండే అవకాశం లేవని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. మొదటి జాబితాలో హిందూపురం నుంచి నందమూరి బాలకృష్ణ, ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్, తాడిపత్రి నుంచి జెసి అస్మిత్‌రెడ్డి, రాప్తాడు నుంచి పరిటాల సునీత, కదిరి నుంచి కందికుంట వెంటక ప్రసాద్, రాయదుర్గం నుంచి కాలవ శ్రీనివాసులు, పెనుకొండ నుంచి సబిత పేర్లను తెలుగుదేశం అధిష్టాన వర్గం ప్రకటించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటు లోక్ సభ స్థానాలు కానీ, అటు అసెంబ్లీ స్థానాల విషయంలో పలువురు అభ్యర్థులు పోటీ పడుతుండటం, అనంతపురం, గుంతకల్లు, ధర్మవరం స్థానాలను జనసేన అడుగుతుండటంతో అభ్యర్థుల ఎంపిక ముందుకు సాగడం లేదని తెలుస్తోంది. మాజీ మంత్రి జెసి దివాకర్‌రెడ్డి కుటుంబం రెండు సీట్లు కావాలని అడుగుతున్నప్పటికీ వారికి ఒకటే సీటు ఇస్తామని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు స్పష్టంగా చరెప్పినట్లు తెలుస్తోంది. తాడిపత్రి అసెంబ్లీతోపాటు అనంతపురం లోక్ సభ లేదా, గుంతకల్లు అసెంబ్లీ స్థానాన్ని జెసి కుటుంబం అడిగిందని, ఈ మధ్య చంద్రబాబుతో జెసి కుటుంబం చర్చలు జరిపినప్పుడు ఒక్క సీటుకు మించి ఇవ్వలేమని స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రతిపాదనల మేరకు తాడిపత్రిస్థానానికి జెసి అస్మిత్‌రెడ్డి పేరును ఖరారు చేసినట్లు సమాచారం. గుంతకల్లు శాసనసభ స్థానానికి ప్రొఫెసర్ శ్రీకాంత్ పేరుతోపాటు కర్నూలు జిల్లాకు చెందిన ఒక వైసీపీ కీలక నాయకుని పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గుంతకల్లు స్థానానికి మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, వెంకట శివుడు యాదవ్, పెరుమాళ్ల జీవానందరెడ్డి, పత్తి హిమబిందు పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. గుంతకల్లు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న జితేంద్ర గౌడ్‌కు టికెట్టు ఇచ్చేందుకు టిడిపి అధిష్టాన వర్గం మొగ్గుచూపడం లేదన్నది చర్చనీయాంశంగా మారింది. కళ్యాణదుర్గం స్థానానికి ప్రముఖ వ్యాపార వేత్త అలిమినేని సురేంద్రబాబు, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వర్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి కోడలు ఉన్నం వరలక్ష్మిపేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఆ స్థానంలో ఇద్దరు ముఖ్యనేతల మధ్య ఉన్న విభేదాలతో ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత సురేంద్రబాబు పేరును టిడిపి అధిష్టాన వర్గం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. రాయదుర్గం స్థానానికి మాజీమంత్రి కాలవ శ్రీనివాసులుపేరు దాదాపు ఖరారైనట్లే. అయితే తప్పనిసరిపరిస్థితుల్లో అనంతపురంలోక్ సభకు కాలవ శ్రీనివాసులుని పంపితే రాయదుర్గం స్థానానికి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన సిఐ శేఖర్, మాజీ జడ్పి చైర్మన్ పూల నాగరాజు పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అనంతపురం అర్బన్‌స్థానానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రభాకర్‌చౌదరితోపాటు మైనార్టీ నాయకులు కె.ఎం.జకీవుల్లా, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్‌పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అనంతపురం అర్బన్ స్థానానికి జనసేన పార్టీ తరపున టిసి వరున్ ఆశిస్తున్నారు. అనంతపురం అర్బన్‌స్థానాన్ని జనసేనకి ఇస్తారా, తెలుగుదేశం పార్టీకి ఇస్తారా అన్నది స్పష్టత రావడంలేదు. తెలుగుదేశం పార్టీ తరపున ప్రభాకర్ చౌదరిపేరు ప్రముఖంగా వినిపిస్తోంది. శింగనమల సాస్థనానికి టిడిపి తరుపున కొత్త వ్యక్తి కంబగిరిరాయుడు లేదా ఆయన కోడలు సిగ్మాపేపరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈ స్థానానికి బండారు శ్రావణి, ఎంఎస్.రాజులు ఆశిస్తున్నారు. అయితే బండారు శ్రావణికి టికెట్టు ఇవ్వద్దని ఆ నియోజకవర్గానికి చెందిన టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు ఇతర నాయకులు వ్యతిరేకిస్తుండటంతో టిడిపి అధిష్టాన వర్గం ఆలోచనలో పడినట్లు కొత్త వ్యక్తి విషయంలో పరిశీలన చేస్తున్నట్లు సమాచారం. ధర్మవరం స్థానానికి టిడిపి తరుపున పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, జనసేన తరపున చిలకం మధుసూధన్‌రెడ్డిలు ఆశిస్తున్నారు. ధర్మవరం స్థానం విషయంలో యువనాయకుడు పరిటాల శ్రీరామ్ గట్టిగా పట్టుదలతో ఉన్నారని, మా కుటుంబానికి రెండు సీట్లు బదులు ఒకే సీటు ఇస్తామనుకుంటే అది ధర్మవరమే ఇవ్వాలని గట్టిగా అడుగుతున్నట్లు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కూడా పార్టీ అగ్రనేతలతో ఉన్నసంబంధాలతో సీటు కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. పుట్టపర్తి స్థానానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, గట్టి పట్టుదలతో ఉన్నారు. తనకే సీటు వస్తుందని ఆశిస్తు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ స్థానంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కొడుకు లేదా కోడలుకి టికెట్టు ఇచ్చేందుకు టిడిపి అధిష్టాన వర్గం ఆసక్తి చూపగాపల్లె కుటుంబీకులు నిరాకరిస్తున్నట్లు పల్లె రఘునాథరెడ్డికే సీటు ఇవ్వాలని ప్రతిపాదించినట్లు సమాచారం. మడకశిర శాసనసభ స్థానానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రతిపాదించిన అభ్యర్థికి టికెట్టు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు సునీల్‌కు టికెట్టు ఇవ్వాలని గట్టిప్రయత్నం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే ఈరన్న, గుండుమల తిప్పేస్వామిమధ్య విబేదాలు ఉండటంతో కొత్త వ్యక్తిని ఎంపిక చేసే అవకాశంకనిపిస్తోందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఏదిఏమైనా వైసీపీ అభ్యర్థుల ఎంపిక పలు స్థానాల్లో ఖరారు కావడం, టిడిపి అభ్యర్థుల ఎంపిక ముందుకు సాగక పోవడం తెలుగుదేశంలో ఉత్కంఠ నెలకొంది. టికెట్లు ఆశించే అభ్యర్థులతోపాటు వారిమద్దతి దారుల్లోకూడా టెన్షన్ టెన్షన్‌తో రోజులు గడుపుతున్నారు. అభ్యర్థుల ఎంపిక త్వరగాపూర్తి చేయాలని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశిస్తున్నారు.

మహిళా సాధికారతే జగన్ లక్ష్యం

- చంద్రబాబు మోసం చేస్తే జగనన్న అండగా నిలిచాడు.. - జగనన్నను మరోసారి ఆశీర్వదించండి
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూరు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తేనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని,అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళాసాధికారతకు పెద్దపీట వేస్తున్నా రన్నారు. రాబోవు ఎన్నికల్లో మహిళలు జగన్మోహన్‌రెడ్డికి ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో వైఎస్సార్ అసరా సంబరాల సభకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభకు హాజరైనా మహిళలు,కార్యకర్తలు ఎమ్మెల్యేకు,జడ్పీ చైర్మెన్ బోయ గిరిజమ్మ, హిందూపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ బోయ శాంతమ్మలకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగనన్న వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా 125 సార్లు బటన్ నొక్కి 2.53 లక్షల కోట్లు అక్కచెల్లమ్మల బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారన్నారు.రాష్ట్రంలో 31 లక్షల మంది మహిళలకు ఇంటిపట్టాలు ఇచ్చామని,ఇది దేశ వ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీసింది.దేశంలో 2 కోట్లు ఇళ్లు కట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్ణయిస్తే అందులో 22 లక్షల ఇళ్లమన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్మిస్తున్నారన్నారు.లక్షలాది రూపాయల విలువైన ఆస్తులను అక్కచెల్లమ్మలకు ఇచ్చారని తెలిపారు.తల్లుల ఖాతాల్లోకి అమ్మఒడి పేరులో డబ్బులు జమచేస్తూ, పిల్లలను స్కూలుకు పంపాలని తల్లులను ప్రాథేయ పడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని పేర్కొన్నారు.రాష్ట్రంలో పేద,ధనిక,కులాలు తేడా లేకుండా సామాజిక,ఆర్థిక విప్లవం

మిగతా 4లో...

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కడదాం

- సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

ప్రజలతో మాట్లాడుతున్న సమన్వయకర్త ఎం.వీరాంజినేయులు, పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ శ్రేణులు

శింగనమల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నిరుపేదల సంక్షేమ సారది, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని వైకాపా నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలపరిధిలోని శివపురం, బండమీదపల్లి, చక్రాయుపేట, పోతురాజు కాలువ, పెరవలి, జలాలపురం, జులా కాలువ, అలంకరాయుని పేట, కొరివిపల్లి, చీలేపల్లి, సలకం చెరువు, ఈస్ట్ నర్సాపురం, చిన్నమట్ల గొంది, పెద్దమట్లగొంది, సోదనపల్లి, గోవిందరాయునిపేట, శింగనమల గ్రామాలలో నూతన సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని వైకాపా నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పలకరిస్తూ జగన్‌మోహన్‌రెడ్డి తనను నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమించారని మీ అందరి దీవెనలతో గెలిపించాలని కోరారు. జగనన్నే మనందరి ధైర్యం అని ఎన్నికల్లో ఆయన చేసిన మ ంచే మనల్ని గెలిపిస్తుందని తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసి మరోసారి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. 10వ తేదిన జరిగే సిద్దం బహిరంగ సభకు విధిగా వైసీపీ శ్రేణులు తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఏపి నాటక అకాడమి చైర్‌పర్సన్ సిహెచ్.ప్రమీళ, ఎంపిపి యోగేశ్వరి, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, వైసీపీ జిల్లా మహిళా నాయకురాలు బండి లలితా కళ్యాణి, మాజీ మండల కన్వీనర్ చెన్నకేశవులు, శివపురం తిరుపతయ్య, శ్రీనివాస్‌నాయక్, రవికుమార్‌నాయక్, ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి, ఈస్ట్ నర్సాపురంకు చెందిన గోపాల్‌రెడ్డి, గురుగుంట్ల సర్పంచు వెంకట రాముడు, వైకాపా యువ నాయకుడు దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, డా.శివశంకర్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనోత్సవంగా హంపీ ఉత్సవాల ఆచరణ

- మూడోరోజు సినీ స్టార్‌లతో మ్యూజికల్ నైట్ ప్రోగ్రామ్.... కళాకారులచే అమోఘరీతిలో సాంస్కృతిక ప్రదర్శన

కళాకారుల జాతాను ప్రారంభిస్తున్న హొస్పేట ఎమ్మెల్యే హెచ్.ఆర్.గవియప్ప

బళ్లారి, ఫిబ్రవరి04, ప్రభాతవార్త;

హంపీ ఉత్సవం చివరి రోజైన ఆదివారంనాడు అంగరంగ వైభవంగా సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. ఉత్సవాలను తిలకించేందుకు బళ్లారి, విజయనగర, కొప్పళ, రాయచూరు, చిత్రదుర్గ, దావణగెరె జిల్లాల నుంచి వేలాది మంది జనసాగరం కదిలివచ్చింది. ఈసారి హంపీ ఉత్సవం జనోత్సవంగా అత్యంత విజృంభనగా జరగడం విశేషం. జిల్లా ఇన్‌చార్జి మంత్రి జమీర్‌అహ్మద్‌ఖాన్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, కళాకారులు సమిష్టిగా హంపీ ఉత్సవాలు విజయవంతంగా జరిగేలా శ్రమించడం జరిగింది. విజయనగరరాజుల

మిగతా 3 లో...

సిద్దం సభకు తరలి వెళ్దాం..

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే అనంత పిలుపు

పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

సిద్దం పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించనున్న సిద్దం సభకు పెద్ద ఎత్తున అర్బన్ నియో జకవర్గం నుంచి తరలి వెళ్దామని ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి పిలుపునిచ్చారు. అర్బన్ నియోజకవర్గ పార్టీ నేతల సమావేశాన్ని జిల్లా వైకాపా కార్యాలయం లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం నగర సమీపంలో ఈ నెల 10న జరగనున్న సిద్దం సభ సన్నద్ధతపై పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో 56 నెలల పాలనలో అన్ని వర్గాలు సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సుపరి పాలనను అందించా మన్నారు. అర్హత ప్రామాణికంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకం, గడప వద్దకే అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికలకు సన్నద్ధంలో భాగంగా ఈనెల 10న అనంతపురం నగర సమీపంలో సిద్దం సభను భారీ ఎత్తున ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్య క్రమంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కానున్నారన్నారు. సిద ం సభకు అర్బన్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభకు జనసమీకరణ, తరలింపు ఇతర అంశాలపై పార్టీ నేతలతో చర్చించి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పార్టీ ప్రజాప్రతినిధులు, శ్రేణులతో కలిసి సిద్దం సభ జయప్రదం చేయాలంటూ పోస్టర్లను ఆవిష్క రించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో వేడినీటి ప్లాంట్ ప్రారంభం

ప్లాంట్ ప్రారంభిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రెబల్ స్టార్ కృష్ణంరాజు జయంతి సందర్భంగా స్థానిక జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతల కోసం ప్రభాస్ సేవా అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో 55 వేల రూపాయల ఖర్చుతో నూతనంగా వేడి నీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేయగా మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అదేవిధంగా బ్లడ్ బ్యాంకులో ప్రభాస్ అభిమానులు 5 మంది రక్తదానం చేసినట్లు వెంకటేష్‌రెడ్డి తెలిపారు.

వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

విగ్రహావిష్కరణ చేస్తున్న నాయకులు

బ్రిటీష్ వారి పాలనకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి గెరిల్లాయుద్ధం చేసిన యోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ హిందూపురంలో వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీకంఠాపురం సర్కిల్‌లో ఆదివారం పెద్దఎత్తున ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ, వడ్డెర సదస్సులో ఆంధ్రతో పాటు కర్ణాటక రాష్ట్రానికి చెందిన కుల సంఘం, రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు రామాలయం జీర్ణోద్ధరణకు శ్రీకారం

హిందూపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ప్రత్యేక పూజా కార్యక్రమం దృశ్యం

పట్టణంలో ప్రసిద్ధి చెందిన వాల్మీకి సర్కిల్ సమీపంలో ఉన్న రామాలయం మూడేళ్ల క్రితం శిథిలావస్థకు చేరుకుని మూతపడగా ఎట్టకేలకు ఆలయ జీర్ణోద్ధరణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ ఆలయం నిర్మించిన వంశీయుల నేతృత్వంలో వేద బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని చేపట్టారు. రెండేళ్లలోపు నూతన ఆలయం శోభాయమానంగా నిర్మించేందుకు ప్రతి ఒక్క భక్తుడు తన వంతు భాగస్వామ్యం వహించి ఆర్థికంగా చేయూతను అందించాల్సిన అవసరం వుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

విద్యార్థి ఫీజుకు రూ.15 వేలు

హిందూపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

వారధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీసరస్వతి విద్యా మందిరంలో చదువుతున్న పేద విద్యార్థి ఫీజు కోసం 15 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని రాకేష్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నిమ్మకాయల రాము, డిఆర్‌జి శ్రీకాంత్, వినయ్, విద్యా మందిరంకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

వాహనం ఢీ కొని యువకుడు మృతి

రొద్దం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మృతిచెందిన యువకుడు

గుర్తు తెలియని వాహనం ఢీ కొని యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని చెరుకూరు గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. పెనుకొండ మడకశిర ప్రధాన రహదారిలో చెరుకూరు సమీపంలో టింబక్టు కార్యాలయం వద్ద ఆదివారం కర్ణాటకలో నుంచి ద్విచక్ర వాహనంలో వస్తున్న చెరుకూరు గ్రామానికి చెందిన కురుబ ఆనంద్(28) యువకుని పెనుకొండ వైపు నుంచి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భర్త ఆచూకీకై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

అగళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రవికుమార్ (ఫైల్ ఫోటో)

మండల కేంద్రమైన అగళికి చెందిన శివ కోటాచారి కుమారుడు రవికుమార్ (40) 29వ తేది సాయంత్రం 4 గంటల సమయంలో తన జ్యువెలరీ షాపులో వ్యాపారం చేస్తూ తనకు ఆరోగ్యం బాగోలేదని ఇంటికి పోయి వస్తానని భార్య శైలజకు చెప్పి పోయిన వ్యక్తి గత వారం రోజుల తర్వాత కూడా ఆచూకీ లభ్యం కాకపోవడంతో భార్య ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో తన భర్త ఆచూకీ చూపాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. 29వ తేది సాయంత్రం 4 గంటల సమయంలో తన భర్త బంగారం వ్యాపారం నిమిత్తం కర్ణాటక రాష్ట్రం ఇరియూరు, బెంగుళూరుకు పోయి ఉంటారని, రాత్రి 9 గంటల సమయంలో భర్తకు ఫోన్ చేయగా తాను ధర్మస్థలం మంజునాథస్వామి దర్శనానికి వెళ్తున్నానని చెప్పినట్లు భార్య తెలిపింది. తర్వాత ఫోన్ చేయగా తన భర్త ఫోన్ స్విచాఫ్ వస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయమై భార్య శైలజా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి తన భర్త సమాచారాన్ని కనుగొని మాకు న్యాయం చేయాలని పోలీసులను ఆశయించింది. తన భర్త ఆచూకీ లభ్యమైతే ఈ ఫోన్ నెంబర్‌కు 8310741905కు సమాచారం అందించాలని భార్య కోరింది.

తహశీల్దారు బదిలీ

అగళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

అగళి తహశీల్దారు కార్యాలయంలో పని చేస్తున్న తహశ్శల్దారు జమానుల్లా ఖాన్‌ను కడప జిల్లా లింగాల మండలానికి బదిలీ చేశారు. సదరు స్థానంలో నూతన తహశీల్దారును అగళి మండలానికి ఇంకా నియమించలేదు. గతంలో డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఎఫ్‌ఏసి తహశీల్దారుగా పని చేశారు.

6న చేపల చెరువు వేలం పాట

గుడిబండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని మోరుబాగలు గ్రామంలో ఈనెల 6న మంగళవారం ఉదయం 11 గంటలకు చేపల పెంపకానికి చెరువును, చింత చెట్లను వేలం వేస్తున్నట్లు ఈఓఆర్డి నాగరాజునాయక్, సర్పంచు తిప్పేస్వామి పంచాయితీ కార్యదర్శి రమేష్ తెలిపారు. అదే విధంగా మేకలగట్ట గ్రామ పంచాయితీకి సంబంధించిన చింత చెట్లను వేల వేస్తున్నట్లు వేలం పాటలో పాల్గొనేవారు చేపల చెరువుకు 25వేలు, చింతచెట్లకు 5వేల రూపాయలు చొప్పున ధరావత్తు చెల్లించాలని అలాగే గ్రామపంచాయితీ షరతులకు లోబడి వేలం పాట నిర్వహజంచబడుతుందని ఈఓఆర్డి నాగరాజు నాయక్, పంచాయితీ కార్యదర్శి రమేష్ తెలిపారు.

డిఎస్పీ ఆకస్మిక తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్పీ

అగళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

పెనుకొండ డిఎస్పీ బాజాజాన్‌సైజీ అగళి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిఎస్పీ కూడా గుంటూరు నుంచి పదోన్నతిపై డిఎస్పీగా పెనుకొండకు వచ్చారు. గతంలో సిఐడి విభాగంలో పనిచేసినట్లు వారు తెలిపారు. డిఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ.. నూతనంగా ఈ ప్రాంతానికి వచ్చామని నియోజకవర్గంలోని అన్ని స్టేషన్లను పరిశీలించి విషయం తెలుసుకుంటున్నామన్నారు. త్వరలోనే శాసనసభ ఎన్నికలు జరగనున్నందున చెక్‌పోస్టులను ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలన్న విషయాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. బ్యాడిగెర చెక్‌పోస్టును ఆదివారం పరిశీలించారు. మండలంలో ఇంకా ఎన్ని చెక్‌పోస్టులు అవసరమో సిబ్బందిని దృష్టిలో ఉంచుకుని పరిశీలిస్తున్నామన్నారు. అగళి పోలీస్‌స్టేషన్లఓ ఖాళ్ళగా ఉ న్న సిబ్బంది విషయాలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. పెనుకొండ డివిజన్‌లో 119 కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. వీరి వెంట ఎస్ఐ వీరేష్ ఎఎస్ఐలు శ్రీరాములు, బషీర్ తదితరులు ఉన్నారు.

మీడియాపై దౌర్జన్యం సరికాదు

- గన్‌మ్యాన్ అత్యుత్సాహంపై మండిపడ్డ టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

మాట్లాడుతున్న సవిత

పెనుకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మంత్రిఉషాశ్రీ చరణ్ మీడియా ప్రతినిధులపై దౌర్జన్యం చేయించడం, సెల్‌ఫోన్లు లాక్కోవడం వంటి దుర్మార్గ పనులు మానుకోవాలని, మీడియాపై దౌర్జన్యం సరికాదు అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. సోమందేపల్లి మండలం చాలకూరు గ్రామంలో మీడియాపై గన్‌మెన్లు ఉసిగొలిపిన సంఘటన దారుణమన్నారు. మీడియాకు బహిరంగ ప్రదేశాలల్లో సమస్యలపై చిత్రీకరించే హక్కు ఉందని వివరించారు. ప్రజాస్వామ్యంలో మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం సరికాదన్నారు. వైసీపీ నేతల వ్యవహార శైలిపై టిడిపి తరపున ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ పత్రిక, ఛానల్ అయినా ప్రజా ప్రతినిధుల సమావేశాల్లో పాల్గొనే స్వేచ్ఛ వారికి ఉంటుందన్నారు. విలేకరుల వృత్తి ధర్మంగా ప్రశ్నలు వేయడం సాధారణం ప్రక్రియ అన్నారు. దీన్ని సహించలేకపోతే ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అధికార పార్టీ నాయకులు ఇలాంటి దాడులు మానుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ స్పందించి గన్‌మెన్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాధవనాయుడు, ఆడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్, త్రివేంద్రనాయుడు, కేతగాని చెరువు లోకేష్, అంజినప్ప, బాబు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉష శ్రీ చరణ్‌ని బర్తరఫ్ చేయాలి

- జై భీమ్ రావ్ భారత్ పార్టీ

పెనుకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మాట్లాడుతున్న నాగరాజు

మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మంత్రి ఉషాశ్రీ చరణ్‌ని బర్తరఫ్ చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో శ్రీ సత్యసాయి జిల్లా కోకన్వీనర్ ఊటుకూరు నాగరాజు మాట్లాడుతూ.. సోమందేపల్లి మండలం చాలకూరులో వైఎస్ఆర్‌సిపి చేపట్టిన ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి ఇరువర్గాల మధ్యం చోటు చేసుకున్న సంఘటనను చిత్రిస్తున్న మీడియా ప్రతినిధులపై దాడి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. భవిష్యత్తులో ఏ గ్రామానికి వెళ్లినా నన్ను ప్రశ్నించడానికి భయపడాలి అని నియోజకవర్గంలో ప్రజలకు భయపెట్టాలని చూస్తే ప్రజలు తిరగబడతారని మండి పడ్డారు. ముఖ్యమంత్రి ఇలాంటి వారిని ప్రోత్సహిస్తే 2024లో వైఎస్ఆర్‌సిపి అంధకారంలోకి వెళ్లక తప్పదంటూ ఆయన హెచ్చరించారు. ఇలాంటి ఘటనలను ప్రోత్సహిస్తున్న మంత్రి ఉషాశ్రీచరణ్‌ని మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యంఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రవికుమార్, దళిత నాయకుడు గోపాలకృష్ణ జై బీమ్‌రావ్ భారత్ పార్టీని నియోజకవర్గ అధ్యక్షులు పి.మూర్తి, శ్రీ సత్యసాయి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గణేష్, కోకన్వీనర్ నరసింహమూర్తి, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆలయం అభివృద్ధిపై కమిటీ సభ్యుల సమావేశం

లేపాక్షి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

లేపాక్షి ఆలయం అభివృద్ధిపై ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో పాటు ఇఒ, ఆలయ అర్చకులతో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్రాలయ అభివృద్ధి విధానాలపై వారు చర్చించారు. జీతభత్యాలను ఏ విధంగా ఖర్చు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మహాశివరాత్రి ఉత్సవాలు ఏ విధంగా నిర్వహించేవారని చైర్మన్ వారితో చర్చించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మహాశివరాత్రి, దసరా ఉత్సవాలను లేపాక్షి జెఎసి సభ్యులతో పాటు గ్రామ ప్రజలతో కలిసి నిర్వహిద్దామని పేర్కొన్నారు. ఆలయం అభివృద్ధి విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుందామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇఒ నరసింహమూర్తి, అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కొల్హాపురి మహాలక్ష్మి ఉత్సవాలు

అగళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని కోడిపల్లి గ్రామంలో శ్రీరత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మి ఉత్సవ వేడుకలను మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మొదటి రోజు సోమవారం 5వ తేది రత్నగిరి గ్రామం నుంచి కొల్హాపురి మహాలక్ష్మి ఉత్సవ విగ్రహాలను రంగురంగు పూలతో అలంకరించి మేళ తాళాలతో కోడిపల్లి గ్రామానికి తీసుకొచ్చి కూర్చో బెడతారు. మంగళవారం గ్రామంలో ప్రత్యేకంగా మహిళలు దేవికి హారతులతో పూజించడంతోపాటు ఊరేగింపు నిర్వహిస్తారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి బంధువులతో సహా అమ్మవారి వేడుకలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరవుతారు. 3వ రోజు బుధవారం దేవిని మేళతాళాలతో అలంకరించి రత్నగిరి గ్రామానికి తీసుకెళ్లి గుడిలో కూర్చో బెట్టడంతో వేడుకలు సమాప్తం అవుతాయి.

అలరించిన చిన్నారుల నాటిక

నాటికలోని ఓ నృత్యరూపకం దృశ్యం

కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తిరూరల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బాలవికాస్ విద్యార్థులు నిర్వహించి 'సాయి మాత... ప్రేమబాట...' అనే నాటిక విశేషంగా ఆకట్టుకుంది. ఆదివారం సాయికుల్వంత్ సభామండపం నందు ఈ నాటికను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలు నాట్య భంగిమలలో సాయిని కీర్తిస్తూ తమ హావభావాలతో నృత్యరూపకాలను రక్తికంట్టించారు. వారి ప్రదర్శన ఆద్యాంతం సాయి భక్తులను సమ్మోహితులను చేసింది. అంతకుమును ఉదయం సాయికుత్వంత్ సభామండపం నందు అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ చేతుల మీదుగా కుట్టు మిషన్లు, జీవనోపాధి టూల్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో వందలాది సాయి భక్తులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలి

కనకదాసు విగ్రహానికి పూలమాల వేస్తున్న కురువ సంఘంనాయకులు

బుక్కపట్నం, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా బెల్లం సుధాకర్‌కు అవకాశం కల్పించాలని కురువ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని భక్తకనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారుమాట్లాడుతూ, ఉమ్మడి అనంతపురం జిల్లాలో బిసి వర్గాల యందు కురుబలు అత్యధిక శాతం ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ తరపున కురుబలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలన్నారు. కురుబ గర్జనలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విచ్చేయడం జరిగిందని, అలాగే గుడికట్టు కార్యక్రమాలను ఆదాపు 4 లక్షల మంది కురుబలు ఏకతాటిపైకి వచ్చి విజయవంతం చేశామని గుర్తు చేశారు. కురుబలకు ఏ పార్టీ అయితే ఎమ్మెల్యే, ఎంపి సీట్లు కేటాయిస్తుందో ఆ పార్టీని అధికారంలోకి తీసకువచ్చే బాధ్యతను మేము తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కేసాని ఆదినారాయణ, కురుబ సంఘం గౌరవాధ్యక్షులు శివానందం, జిల్లా కురువ సంఘం ట్రెజరర్ బన్యాల రమేష , పట్టణ అధ్యక్షులు కిష్టప్ప, జిల్లా ఉపాధ్యక్షులు కమ్మన్న, కురుబ సంఘం కార్యదర్శి నాగరాజు, బెల్లం సుధాకర్, రాప్తాడు కో ఇన్‌చార్జ్ పాళ్యం కాటమయ్య, గుంతకల్లు డివిజన్ రైల్వే బోర్డు మెంబర్ యడమల దివాకర్, పెనుకొండ సుజిత్ సనపమల్లి, బాలు, ఆత్మకూరు బాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞా వికాస్ పరీక్ష

నమూనా పరీక్ష పత్రాలను చూపుతున్న దృశ్యం

ధర్మవరం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర ంయలో 10వ తరగతి నమూనా పరీక్ష నేడు స్థానిక వాసవి బాలికల జూనియర్ కళాశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలోనికి అధ్యక్షతగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున వహించారు. ముఖ్య అతిథులుగా ధర్మవరం పట్టణ 1 టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టి పి.జయచంద్రరెడ్డి, విజయలక్ష్మి ఆసుపత్రి డాక్టర్ మదన్ మోహన్, వాసవి బాలికల జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఈశ్వరయ్య, ఎఐఎల్‌యు జిల్లా ఉపాధ్యక్షులు ఇడప బత్తిని ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు పరీక్షలు అంటే భయం పోవడానికి ఎస్ఎఫ్ఐ చేస్తున్న కార్యక్రమానికి అభినందిస్తున్నామన్నారు. విద్యార్థులు అందరూ సమయస్ఫూర్తితో పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం డా.మధన్‌మోహన్, సిఐ సుబ్రహ్మణ్యం పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబాజాన్, దామోదర్ ఎస్పిఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు సాకే హరికుమార్, పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన సిఐ

పోలింగ్ స్టేషన్ వద్ద సిఐ

యల్లనూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలంలోని 85 నిట్టూరు గ్రామంలోని పోలింగ్ స్టేషన్‌ను ఆదివారం రూరల్ సిఐ సుబ్రమణ్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్‌లో అన్ని సౌకర్యాలు సక్రమంగా వుండాలని, పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్, తలుపులు, కిటికీలు సక్రమంగా వుండాలని సిఐ పేర్కొన్నారు. ఆయన వెంట ఎఎస్ఐ సంపత్ వున్నారు.

నేడు కంబదూరుకు ఎంపి రంగయ్య రాక

కంబదూరు,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త

కంబదూరు మండల కేంద్రంలోని మల్లేశ్వర ఆలయ సమీపంలో నేడు ఉదయం 10 గంటలకు వైకాపా కార్యకర్తల ఆత్మీయుల సమావేశాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ జెక్కిరెడ్డిపల్లి బాలరాజు యాదవ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి అనంతపురం ఎంపి, కళ్యాణదుర్గం సమన్వయకర్త పీడి తలారి రంగయ్య హాజరు కానున్నారని ఆయన తెలియజేశారు. కావున మండలంలోని జడ్పిటిసి,ఎంపిపి,వైస్ ఎంపిపిలు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,వార్డు మెంబర్లు, గ్రామ వాలంటీర్లు,పార్టీ అనుభంద సంఘాల నాయకులు,డీలర్లు,కార్యకర్తలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

జగనన్న ఇంటి స్థలాలకు ఉచిత రిజిస్ట్రేషన్

జగనన్న ఇంటి స్థలాలకు రిజిస్ట్రేషన్ చేస్తున్న దృశ్యం

యాడికి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆదివారం జగనన్న కాలనీల్లోని ఇంటి స్థలాలకు రిజిస్ట్రేషన్ చేసినట్లు సబ్ రిజిస్ట్రార్ హనుమాన్ నాయక్ తెలిపారు. యాడికి మండలంతో పాటు 5 మండలాల్లోని జగనన్న లేఅవుట్లలో ఇంటి స్థలాలకు ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించినట్లు ఇందులో భాగంగా యాడికి పంచాయతీలో దాదాపు 29 మంది లబ్దిదారులకు రిజిస్ట్రే షన్ నిర్వహించి నట్లు యాడికి పంచాయతీ కార్యదర్శి ఎర్రిస్వామి తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ పూర్తిగా ఉచితమని పేర్కొన్నారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ సోమవారం కూడా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నాగేశ్వర్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

స్టార్ ప్యారడైజ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం బూరుగుల గ్రామంలో ఆదివారం యాడికి స్టార్ హాస్పిటల్, స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో హాజరైన వారికి వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్టార్ హాస్పిటల్ - స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ యాజమాన్యం నాగేంద్ర, శ్రీరంగ మాట్లాడుతూ వైద్యసేవలు అందక ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉచిత వైద్యశిబిరానికి 200 మంది గ్రామస్తులు హాజరై వైద్యపరీక్షలు చేయించుకున్నారు. గ్రామీణ ప్రాంతమైన బూరుగులకు వచ్చి ఉచిత వైద్యశిబిరం నిర్వహించిన స్టార్ హాస్పిటల్ - స్టార్ పార్యడైజర్ హైస్కూల్ యాజమాన్యానికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు భరత్‌కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి, తులసీశ్వర్‌రెడ్డి, వర్ష ఎంటర్ ప్రైజస్ చంద్రమౌళి, దాద్‌బాష, బూరుగుల గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు తూముచెర్లలో ఊరిదేవర

కనగానపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని తూముచెర్ల గ్రామంలో నేడు సోమవారం ఉదయం 9:30 గంటలకు పెద్దమ్మ, నల్లమ్మ స్వాములకు జ్యోతులు, భోనాలతో గ్రామస్తులంతా వెళ్లి అమ్మవార్లకు సమర్పించడం అలాగే అర్ధరాత్రి 12 గంటలకు అమ్మవారికి బలితర్పణం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఊరిపెద్దలు తెలియజేశారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి విందుభోజనాలు జరుగుతాయని గ్రామస్తులు తెలిపారు.

గుంతకల్లులో వైసీపీ అభివృద్ధి అంటే ఇదేనా..

- మైనార్టీలు అంటే అంత చులకన - ప్రారంభానికి నోచుకోని ఉర్దూ కాలేజ్ - ముస్లిం మైనార్టీ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతారా..?

: సమస్యను పెరుమాళ్ల జీవానందరెడ్డికి వివరిస్తున్న దృశ్యం

అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో

గుంతకల్లులో పెరుమాళ్ల జీవానందరెడ్డి నివాసంలో జరిగిన ముస్లిం మైనార్టీల సమీక్షలో జీవానందరెడ్డి మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలు ఎక్కువగా ఉన్నారని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందని, తెలుగుదేశం ప్రభుత్వంలో ఉర్దూ జూనియర్ కాలేజీ 12కోట్ల వ్యయంతో కట్టించారని కానీ నేటికీ అది ఉపయోగించకుండా మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసి గుంతకల్‌లో కోరెవెన్యూ అధికారి ఆఫీస్ తెచ్చారు, డిఎస్పీ కార్యాలయం తెచ్చారు మంటూ విద్యార్థుల కోసం నిర్మించిన భవనాలను వారికి కేటాయించి సిగ్గులే కుండా ఏదో అభివృద్ధి చేశామని చెప్పుకోవడం బాధాకరమైన విషయమ న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లిం మైనార్టీల సమస్యలు తీరుస్తామని పెరుమాళ్లజీవానందరెడ్డి హామీ ఇచ్చారు.

ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

తనకల్లు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

ఆత్మ చేసుకున్న చెన్నకేశవులు

మండల పరిధిలోని బొంతలపల్లి గ్రామానికి చెందిన మధురనేని చెన్నకేశవులు (36) ఆదివారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మృతుడు తండ్రి వెంకటరాముడు పోలీసులకు చెప్పిన వివరాల మేరకు మృతుడు చెన్నకేశవులు చెడు అలవాట్లకు బానిసై మద్యం సేవిస్తుండటంతో నిత్యం భ

మండల విద్యాశాఖ అధికారులలో అంతర్గత విభేదాలు...!

సమస్యలపై పట్టించుకోని ఏపి ఎంఈవో సంఘం

కొత్తగా ఎంఈవో-I, ఎంఈవో-2 సంఘాలు వేర్వేరుగా ఏర్పాటు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండల విద్యాశాఖ అధికారులలో అంతర్గత విభేదాలు కొనసాగుతున్నాయి. పలు సమస్యలతో బాధపడుతున్న ఎంఈ వోలను ఉన్న ఏపి ఎంఈవో సంఘం పట్టించుకోకపోవడంతో కొత్త ఎంఈవో సంఘాలు పుట్టుకోస్తుండటం గమనార్హం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 63 మండలాలున్నాయి. ఎంఈవోలు వారి సమస్యలు పరిష్కారం కోసం ఏపి ఎంఈవో సంఘాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. జిల్లాలో కూడా గత కొంత కాలంగా జిల్లా అధ్యక్షులుగా నార్పల ఎంఈవో క్రిష్ణయ్య. ప్రధాన కార్యదర్శిగా కళ్యాణదుర్గం ఎంఈవో విజయకుమారి పనిచేసేవారు. అప్పట్లో కొందరు ఎంఈవోల సమస్యలను ఏపి ఎంఈవో సంఘం జిల్లా కార్యవర్గం పట్టించుకోకపోవడంతో 2016లో ఎస్సీ ఎస్టీ హెచ్ఎం, ఎంఈవో సంఘం ఏర్పాటైంది. ఇటీవల ప్రభుత్వం ప్రతి మండ లానికి ఎంఈవో-2 పోస్టును ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం అన్ని మండలాల్లో ఎంఈవో-1, ఎంఈవో-2లు ఉన్నారు. ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు అనంతపురం ఎంఈవో-1 వెంకటస్వామి, ఆత్మకూరు ఎంఈవో-1 నరసింహారెడ్డిలపై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ఫ్రేమ్ చేయడం జరిగింది. అయితే దీనిపై ప్రస్తుత తాత్కాలిక ఏపి ఎంఈవో సంఘం అనంతపురం జిల్లా కార్యవర్గం ఏమాత్రం స్పందించక పోవడం గమనార్హం. దీంతో ఇటీవల ఎంఈవో-1లు కలిసి ఏపి ఎంఈవో-1 సంఘం కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది.

ఎంఈవో-2 సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికలు నిర్వహిస్తున్న ఎంఈవో లు-2లు

సమస్యలపై ఇన్‌ఛార్జ్ డీఈవోకు అర్జీ ఇస్తున్న ఎంఈవో-I సంఘం నాయకులు (ఫైల్)

అలాగే ఎంఈవో -2 సంఘం కూడా ఏర్పాటైంది. ఆదివారం అనంతపురం జిల్లా కార్యవర్గం ఎన్నిక కూడా జరిగింది. ఇవే కాకుండా ఇంకా త్వరలో పిఆర్ ఎంఈవో సంఘం అని కొత్తగా స్థాపించడానికి కొందరు ఎంఈ వోలు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇది వరకే ఉన్న ఏపి ఎంఈవో సంఘం అందరి ఎంఈవోలను కలుపుకోని ముందుకె ళ్ళివుంటే ఇలా కొత్తగా ఎంఈవో సంఘాలు పుట్టుకోచ్చేవి కాదని పలువురు ఎంఈవోలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా ఏపి ఎంఈవో సంఘం స్పందించి ఉమ్మడి జిల్లాలో తాత్కాలిక జిల్లా కార్యవర్గాన్ని కాకుండా పూర్తి స్థాయి జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేస్తుందా? లేదా? అన్నది వేచి చూద్దాం.

సీనియర్ ఏపిఎల్ మ్యాచ్‌లలో ఫ్యామిలి క్లబ్,మడకశిర క్రికెట్ క్లబ్ గెలుపొందాయి

- కె.మధు ఆచారి.ఏడిసిఏ సెక్రటరీ

అనంతపురం క్లాక్‌టవర్,పిబ్రవరి 4,ప్రభాతవార్త: అనంతపురం స్పోర్ట్స్ ఆకాడమిలో ఆర్‌డిటితో కలసి ఏడిసిఏ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సీనియర్ ఏపిఎల్ మ్యాచ్‌లలో ఫ్యామిలి క్లబ్,మడకశిర క్రికెట్ క్లబ్ గెలుపోందాయి.మ్యాచ్‌లలో కె.నరేష్,ఆర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఫ్యామిలీ క్లబ్ అనంతపురం వర్సస్ ఏడిసిఏ క్యాంప్ గుంతకల్లు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచి ఫ్యామిలీ క్లబ్ బ్యాటింగ్ ఎంచుకుంది.ఫ్యామిలీ క్లబ్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టనానికి 176 పరుగులు చేశారు.బి.యోగానంద 42 బంతుల్లో 60 (4 ఫోర్లు,4 సిక్స్‌లు) పరుగులు చేశాడు.కె.హెచ్.వీరారెడ్డి 17 బంతుల్లో 34 పరుగులు,సి.భార్గవ్ రాజు 33 పరుగులు చేశారు.బౌలర్లు వీరేంద్ర 3 వికెట్లు,షాహిద్,జబీర్ 2 వికెట్లు తీసుకున్నారు. ఏడిసిఏ క్యాంప్ గుంతకల్లు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టనికి 162 పరుగులు చేశారు.ఎం.సురేస్ 30 బంతుల్లో 42,కమిల్ 43 బంతుల్లో 63 పరుగులు చేశారు.బౌలర్లు మారుతి 3 వికెట్లు తీసుకున్నాడు.ఫ్యామిలీ క్లబ్ అనంతపురం 14 పరుగులతో విజయం సాధించింది.ప్లేయర్ ఆప్ ది మ్యాచ్ అవార్డును బి.యోగానందకు జబీర్ ప్రధానం చేశారు.ఏసిజి మధ్యాహ్నం మ్యాచ్‌లో విక్కి వర్సస్ మడకశిర క్రికెట్ క్లబ్ మధ్య మ్యాచ్ జరిగింది .టాస్ గెలచి విక్కి ఎలెవన్ బ్యాటింగ్ ఎంచుకుంది.విక్కి ఎలెవన్ 19.4 ఓవర్లలో 10 వికెట్లకు 73 పరుగులు చేశారు. అనంతరం మడకశిర క్లబ్ జట్టు కేవలం 11.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసి విజయం సాధించారు. మడకశిర క్రికెట్ జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.ప్లేయర్ ఆప్ ది మ్యాచ్ ఆవార్డును అల్తాఫ్‌కు నరేష్ అందజేశారు.

అల్తాఫ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

యోగానంద ప్లేయర్ ఆప్ ది మ్యాచ్

డీఎస్సి పోస్టులు అనంతపురం జిల్లాకు నాలుగు వేలా ??

- వి.రాంభూపాల్,జిల్లా కార్యదర్శి

అనంతపురం క్లాక్‌టవర్, పిబ్రవరి 4,ప్రభాతవార్త: మెగా డిఎస్సి కోసం జిల్లాలో వేలాది మంది విరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తుంటే కేవలం నాలుగు వేల పోస్టులు మాత్రమే ప్రకటించడం తీర్ర అభ్యంత రకరమని సిపిఎం జిల్లా కమిటీ విమర్శించింది.25 వేల మెగా డీఎస్సి గురించి నిరుద్యోగులను ఊరిస్తూ వచ్చి చివరకి ఆరు వేల పోస్టులను ప్రకటించడం అందులో నాలుగు వేల పోస్టులకు క్లియరేన్స్ ఇవ్వడమేమిటని ఈ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు.వెంటనే మెగా డీఎస్సి నిర్వహించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.థరాష్ట్రంలో ఖాలీగా ఉన్న ఉపాధ్యాయ, విద్యా అనుబంధ రంగాల పోస్టులన్నీ భర్తికి తక్షణమే నోటీఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.ప్రతిపక్ష నేతగా జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా వైసిపి అధికారంలోకి వస్తే మెగా డీఎస్సి ప్రకటించి నిరుద్యోగులకు కానుకగా ఇస్తామని ప్రకటించారు.నిరుద్యోగ యువత ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. కానీ రాష్ట్ర చరిత్రలో ఏనాడు లేని విధంగా ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క డీఎస్సి కూడా ప్రకటించ లేదు. సుదీర్ఘకాలంగా యువజన సంఘాలు, నిరుద్యోగ యువత పోరాడిన ఫలితంగా కంటి తుడుపు చర్యగా 6100 పోస్టులను భర్తి చేస్తామని ప్రకటిం చారు. ఇవి కూడా అన్ని జిల్లాలు,కేటగిరిలను సమగ్రంగా రూపోందిచ లేదు. డిఎస్సి ప్రకటించిన వాటిలో కూడా అనేక నిబంధనలు పెట్టారు. ఎప్పుడో రద్దు చేసిన అప్రెం టీసన విధానాన్ని పున:ప్రవేశపెట్టి రెండేళ్ళ గైరవ వేతనం ఇస్తామని ప్రకటించడం అన్యాయం.గడిచిన నాలుగేళ్లుగా కోత్తగా ఉ ద్యోగాల కోసం నిరుద్యోగులు లక్షలా ది రూ పాయాలు కర్చు పెట్టి కోచింగ్‌లు తీసుకోని నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. కాని ప్రభుత్వం ప్రకటించిన సంఖ్యను చూసి లక్ష లాది మంది యువత నిరుత్సాహం చెందుతు న్నారు. జిల్లాలో వివిధ రకాల ఉపాధ్యా పో స్టులు వేల సంఖ్యలో ఉన్నాయి.ఇవి కాక రా నున్న జూన్‌లో మరిన్ని పోస్టులు ఖాళీ అవుతున్నాయి.నిన్న కలెక్టరన ఆఫిస్ వద్ద డివైఎఫ్ ఐ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన సందర్భంగా పోలీసులు పెట్టిన కేసులు వెంటనే ఉపసంహరించాలని జిల్లా అధికారులకు వి.రాంభూ పాల్ విజ్ఞప్తి చేశారు.

వి.రాంభూపాల్,జిల్లా కార్యదర్శి

అనంతపురం ఎంఈఓ-2 జిల్లా కార్యవర్గం ఎన్నిక

భవానీ శంకర్, నారపరెడ్డి, లింగానాయక్, తిప్పేస్వామి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

అనంతపురంలోని ఉపాధ్యాయ భవనంలో ఆదివారం ఎంఈఓ-2 సమావేశం జిల్లా కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర స్ట్రీరింగ్ కమిటీ సభ్యుడు రవిచంద్ర ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అనంతపురం జిల్లా అధ్యక్షులుగా భవాని శంకర్, ప్రధాన కార్యదర్శిగా నారపరెడ్డి, గౌరవాధ్య క్షులుగా లింగానాయక్, కోశాధికారిగా తిప్పేస్వా మి, అసోషియేట్ అధ్యక్షులుగా వెంకట రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శిగా సరితరాణి, కార్యవర్గ సభ్యులుగా ఆర్.ధనలక్ష్మి, యు.తిమ్మప్ప, డి.బాబు, శివప్రసాద్, మల్లికార్జున, సనవోర్ బాషా, రాష్ట్ర ప్రతినిధులుగా రామచంద్ర, డి.మధన్‌మోహన్‌లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని సన్మా నించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఈఓ-2ల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2లు గురుప్రసాద్, హరికృష్ణ, ఓబుళపతి, వి.మల్లికార్జున, మనోహర్, సుబ్బరాయుడు, కుళ్లాయప్ప, రామ గోవిందరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపి బాలశౌరి చేరికతో జనసేన మరింత బలోపేతం

- జనసేన నాయకులు కాయగూరల లక్ష్మీపతి

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

వైసిపి ఎంపి బాలశౌరి జనసేన పార్టీలో చేరడంతో జనసేనకు మరింత బలం చేకూరిందని జనసేన పార్టీ నాయకులు కాయ గూరల లక్ష్మీపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన బాలశౌరిని కలిసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియచే శారు. రాబోయే ఎన్నికల్లో సమిష్టి గా పని చేసి తెలుగుదేశం, జనసేన పార్టీ ని అధికారంలోకి తీసుకు రావాలని సూచించినట్లుగా లక్ష్మీపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సమాఖ్య నాయకులు కాసెట్టి సంజీవరాయుడు, వెన్నెల కృష్ణ, సినిమా రచయిత ఘటికాచలం, శ్రీని వాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపి బాలశౌరికి పుష్పగుచ్చం అందచేస్తున్న కాయగూరల లక్ష్మీపతి

మోటార్‌బైక్‌ల దొంగల అరెస్ట్....

- రూ.8 లక్షలు విలువైన II బైక్‌ల స్వాధీనం

బళ్లారి, ఫిబ్రవరి04, ప్రభాతవార్త; నగరంలోని కౌల్‌బజార్ పోలీస్‌స్టేషన్ పోలీసులు మోటార్ బైక్‌ల చోరీ కేసుల్లో ఇద్దరు నిందితుల్ని అరెస్ట్ చేసి వారి నుంచి వివిధ కంపెనీలకు చెందిన 11 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు తెలిపారు. కౌల్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ చోట్ల మోటార్‌బైక్‌ల చోరీ కేసులు నమోదు కాగా, ఏఎస్పీ కె.పి.రవికుమార్, అడిషనల్ ఎస్పీ నవీన్‌కుమార్‌ల మార్గదర్శకంలో సిటీ డీయస్పీ చంద్రకాంతనందరెడ్డి, సీఐ సుభాష్‌చంద్ర నేతృత్వంలో కార్యచరణ బృందాన్ని నియమించగా, పోలీసు సిబ్బంది విస్తృతంగా గాలించి నగరంలోని దారం మిల్లుకు చెందిన శశికుమార్(29), బళ్లారి తాలూకా సింధవాళ గ్రామం హులిగమ్మ క్యాంపుకు చెందిన పవన్(23) అనే నిందితుల్ని అదుపులోకి తీసుకొని విచారించగా, మోటార్‌బైక్‌లు చోరీ చేసినట్లు తెలుసుకున్నారు. దీంతో నిందితులిద్దరినీ అరెస్టు చేసి వారి నుంచి నాలుగు హోండాషైన్ బైక్‌లతో పాటు మూడు స్ప్లెండర్, ఒకటి రాయల్ ఎన్‌ఫీల్డ్, ఒకటి బజాజ్ పల్సర్, ఒకటి హోండా డియో, ఒకటి హీరోహోండా ఫ్యాషన్ బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ ప్రకటనలో పేర్కొన్నారు. సదరు కార్యాచ రణలో పాల్గొన్న పోలీసు అధికారులతో పాటు ఇన్‌స్పెక్టర్ ఎన్.సోమయ్య, ఎస్ఐ వి.ఎస్.ఎ.లారెన్స్, సిబ్బంది కె.నాగరాజ్, ఎస్.అన్వర్‌బాషా, బి.రామదాసు, కె.ఎన్.సోమప్ప, బి.ఆర్.ఉమేష్, కె.ఆర్.రామన్నగౌడ, జడియప్పల కార్యవైఖరిని జిల్లా ఎస్పీ శ్లాఘించారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో పాల్గొన్న వ్యాయామ ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేయాలి - అపస్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యా సంఘం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల శాఖ వారు ఆదివారం తిరుపతిలో జరిగే రాష్ట్ర కార్యనిర్వహక సహవేశంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రక్రీడల్లో ప్రభుత్వ సెలవు దినాలలో, సంక్రాంతి సెలవు దినాలలో పనిచేసి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. కావున ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న వ్యాయామ ఉపాధ్యాయులకు అర్జిత సెలవులు మంజూరు చేయుటకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ప్రభుత్వానికి తెలియజేసి మంజూరు చేసే విధంగా ప్రయత్నం చేయాలని రాష్ట్ర కార్యదర్శి బి.రాజేంద్రప్రసాద్ అనం తపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, సత్య సాయి జిల్లా అధ్యక్షులు అమర చంద్రబాబు ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, అనంతపురంజిల్లా మహిళా కన్వీనర్ మంజులు వినతిపత్రం అందించారు. రాష్ట్ర శాఖ వారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

వినతిపత్రం అందజేస్తున్న అపస్ నేతలు

నేషనల్ ప్రిస్టి టోర్నమెంట్ విజేత ఎయిర్ బెండర్స్ బెంగళూరు

విన్నర్ జట్టు బెంగళూరు

రన్నర్ జట్టు

అనంతపురం క్లాక్‌టవర్,పిబ్రవరి 4,ప్రభాతవార్త: అనంతపురం స్పోర్ట్స్ ఆకాడమిలో జాతీయ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.ఆదివారం పుట్ బాల్ గ్రౌండ్‌లో నేషనల్ ప్రిస్టి టోర్నమెంట్ ఎయిర్ బెండర్స్ వన్ వర్సస్ ఎయిర్ బోర్న్ బెంగళూరు టీమ్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఎయిర్ బెండర్స్ 15-13 తేడాతో టైటిల్ గెలుచుకుంది.టోర్నమెంట్ మొత్తం భారతదేశపు అత్తుతమ 200 మంది క్రాడాకారు పాల్గొన్నారు.పుండ్రి కుమార్ అధ్యక్షుడు, అల్టిమేట్ ప్రిస్టి అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిత్య,మాజీ అంతర్జాతీయ క్రీడాకారిణి దీపక్.కార్యదర్శి అల్టిమేట్ ప్రిస్టి అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆర్‌డిటిలో మాజీ భారత కోచ్ నందన్ హాజరై బహుమతులు అందజేశారు. పుండ్రి కుమారన మాట్లాడుతూ ఆంధ్రప్రదేవ్‌లో తోలిసారిగా జాతీయ టోర్నమెంట్ ను నిర్వహించేందుకు ఆర్‌డిటీ అద్భుతమైన సౌకర్యలను కల్పించిందని అన్నారు.

ఓడీచెరువు తహశీల్దార్‌గా ఖాజాబీ

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : ఓబుళదేవరచెరువు తహశీల్దార్‌గా ఖాజాబీ నియమితులయ్యారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా అన్నమయ్య జిల్లా గుర్రంకొండ తహశీల్దార్‌గా పనిచేస్తున్న ఖాజాబీని సత్య సాయి జిల్లా ఓడీచెరువు బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న రామనా థరెడ్డిని కదిరికి బదిలీ చేసినట్లు ఆదివారం కలెక్టర్ అరుణ్‌బాబు ఉత్తర్వులు జారీచేశారు. ఖాజాబీ నేడు(సోమవారం) బాధ్యతలు చేపట్టనున్నట్లు సమచారం.

కోరిన కోరికెలు తీర్చే మహిమాన్వితుడు హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ స్వామి

దర్గా ముతవల్లి అబ్దుల్ రవూఫ్

శింగనమల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

కోరిక కోరికెలు మహిమాన్వితుడు మండల కేంద్రంలో వెలిసిన హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ స్వామి ఉరుసు ఈ నెల 7వ తేదిన గంధం జరుగు తుందని, 8వ తేదిన దర్గా ముతవల్లి అబ్దుల్ రవూఫ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ స్వామి సుమారు 70 మంది కుటుంబ సభ్యులతో కలిసి 700 సంవత్సరాల క్రితం శింగనమలలో బస చేశారని, ఇక్కడ స్వామివారు వచ్చిన తర్వాత హిందూ, ముస్లిం మతం తేడా లేకుండా ప్రజల సమస్యలను, వారి కష్టాలను, వారి కోరికలను వారి బాధలను తీర్చారని స్వామివారి మహిమలు గొప్పవని ప్రజలందరూ నమ్మారన్నారు. ఇప్పుడు కూడా దర్గాకు వచ్చే భక్తుల సమస్యలు, అనారోగ్యంతో ఉన్నవారు, చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు, వివాహం కానివారికి సంతానం లేనివారికి భక్తులు దర్గాకు వచ్చి స్వామివారి పేరిట దీపారాధన చేసి మొక్కుబడి తీర్చుతారని నమ్ముతారు. భక్తుల కోరికలు తీరిన తర్వాత వారి మొక్కులు సమర్పించు కుంటారని తెలిపారు. గ్రామంలో ఏ శుభకార్యం జరిగిన భక్తులు మొదట మసూద్ దర్గాకు వచ్చి చదివింపుల తర్వాతే వారి శుభకార్యాన్ని మొదలు పెడ తారన్నారు. 7వ తేది బుధవారం రాత్రి 9 గంటల నుంచి అన్నదానం జరు గును. 9:30 నుంచి 1 గంట వరకు తెల్లవారు జామున 1 గంటల వరకు అమ్మీర్ దర్గా నమూనాలో ఛాందిని దర్గా నుంచి బయల్దేరి ముతవల్లి కుమా రుడు ముల్లా హరీఫ్ గంధం తీసుకుని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పుర వీధుల్లో ఊరేగింపుగా బయల్దేరును. 8వ తేది గురువారం ఉరుసు సందర్భంగా ఇరుసు పండెం మధ్యాహ్నం 3 గంటలకు గ్రామస్తుల మధ్య జరుగును. మొదటి బహుమతి 10 వేలు, రెండో బహుమతి 5వేలు ఉంటుంది. ఇదే రోజు రాత్రి 10 గంటల నుంచి గొప్ప కవాలి పోటీలు జరుగును. ఈ ఉరుసు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సల హాదారులు ఆలూరు సాంబ శివారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మ నశ్రీరామిరెడ్డి హాజరు కానున్నారు. 9వ తేది శుక్రవారం జియారత్ జరు గు నని తెలిపారు. ఉదయం నమాజు తర్వాత హజరత్ మసూద్ గాజీ జియా రత్ ఫాతేహా జరుగునని, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం నిర్వహి స్తున్నట్లు వారు తెలిపారు. కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న మసూద్ గాజీ భక్తులంతా పెద్ద ఎత్తున తరలి వచ్చి ఉరుసు మహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా ముజావర్, ముల్లార్ అజాక్ అహ్మద్ పాల్గొన్నారు.

మసూద్‌గాజీ దర్గా

హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ స్వామి

దర్గా ముతవల్లి అబ్దుల్ రవూఫ్

సిద్ధం బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన వైసీపీ ముఖ్య నేతలు

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రానున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకై అనంతపురం వేదికగా సిద్ధం బహిరంగ సభను ఈ నెల 10న నిర్వహించనున్న నేపథ్యంలో బహిరంగ సభకు అనువైన ప్రాంతాలను ఆదివారం ఆ పార్టీ ముఖ్య నేత లు పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలసీల రఘురామ్, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, త ఓదురుద్రిప్రకాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షు లు పైలా నరసింహయ్య తదితర నేతలతో కలిసి రాప్తాడు సమీపంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. రీజనల్ పరిధిలోని దాదాపు 58 నియోజకవర్గాల నుంచి లక్షలాది మంది పార్టీ శ్రేణులు సభకు తరలి రానుండటంతో అందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలి ంచారు. భారీ బహిరంగ సభతోపాటు వాహనాల పార్కింగ్, ఇతరాత్ర అవసరాలకు వంద ఎకరాలకుపైగా భూ సమీకరణ అవసరం ఉండటంతో అందుకు అనువైన ప్రాంతాలను జిల్లా నేతలతో సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలసీల రఘురామ్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు, బహిరంగ సభ ప్రాం తం, పార్కింగ్ వంటి ప్రాంతాలను ఈ సందర్భంగా వారు పరిశీలించారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ శాంతమ్మ, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబ శివారెడ్డి, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్‌తోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

సిద్ధం సభ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే లతో కలిసి పరిశీలిస్తున్న తలసీల రఘురామ్

దళితుల ఇల్లు దౌర్జన్యంగా కూల్చేశారు

- వైకాపా నాయకులపై చర్యలు తీసుకోవాలి - సాకే హరి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

దళిత మహిళ లక్ష్మిదేవి ఇల్లును యంత్రాలతో కూల్చి వేయడం వైకాపా నాయకులకు తగదని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ధ్వజమెత్తారు. ఆదివారం నగరంలోని కృపానందనగర్‌లో 30 ఏళ్లుగా నివాసం ఉంటున్న దళిత మహిళ లక్ష్మిదేవి ఇల్లును కూల్చి వేయడం తెలుసుకుని సంఘటన ప్రాంతానికి వెళ్లి అక్కడ జరిగిన దారుణాన్ని సాకే హరి పరిశీలించి బాధిత మహిళకు న్యాయంకోసం పోరాడుదామని ధైర్యంచెప్పారు. బాధితులతో కలిసి టూ టౌన్, పోలీస్ స్టేషన్‌లో సివికి ఫిర్యాదు చేస్తూ కేసు నమోదు చేయించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. వైకాపా మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి అనుచరులు పట్టపగలే దౌర్జన్యం చేస్తూ జెసిబి లాంటి యంత్రాలతో ఇల్లు ను కూల్చి వేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు పూలకుంట రమేష్, దోన తిమ్మప్ప, రామకృష్ణ, నారాయణస్వామి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాకే హరి

జాతిగర్వించ దగ్గ నేత కర్పూరి ఠాకూర్

- జననాయక్ సేవలను కొనియాడిన నాయీబ్రాహ్మణ ఉద్యోగులు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

భారత జాతే గర్వించ దగ్గ నేత మన నాయీబ్రాహ్మణ కులంలో జన్మించడం గర్వించ దగ్గ విషయమని పలువురు నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జయమానెమ్మ కల్యాణ మండపంలో జననాయక్ కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న పురస్కారం లభించిన సందర్భంగా నాయీబ్రాహ్మణ ఉద్యోగులు సాంస్కృతిక సంక్షేమ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట రంగయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్డిటి తిప్పేస్వామి, నాయీబ్రాహ్మణ మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో కర్పూరి ఠాకూర్ పోరాట పటిమ నేటి యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. స్వాతంత్ర్యం అనంతరం రాజకీయంగా క్రమశిక్షణ పట్టుదల అకుంఠిత దీక్షతో ఆయన రెండుసార్లు బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్లు శ్రీనివాసులు ప్రసాద్, కార్పోరేటర్ శేఖర్‌బాబు, జిల్లా గౌరవ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి విజయనగరం నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, పిడుగు శ్రీనివాసులు, శ్రీధర్ శివప్రసాద్ పోతుల రాధాకృష్ణ, బండి నాగరాజు, సత్యనారాయణమ్మ, ఉషాదేవి, అన్నపూర్ణమ్మ, హనుమేష్‌బాబు, నాగరాజు త

04ATP04_04ATP04.qxd 04-02-2024 PM 11:27 Page 1

ఫిబ్రవరి 6న చియ్యేడు (శ్రీవేడు) గ్రామోత్సవం

: చియ్యేడు గ్రామోత్సవం కార్యక్రమంలోని దృశ్యాలు

అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో

చియ్యేడు పూర్వనామం శ్రీ వేడు. శ్రీ అనగా.. సిరి సంపదలు, వేడు అనగా.. దుర్గం (కోట). క్రీ.శ.1389లో (శాలివాహన శకవర్షంబులు సర్వజిత్ మార్గశిర మాసం) సాకే లక్కుభూపతి నాయుడు ఈ దుర్గం నిర్మించారు. పండమేరు పక్కన పాలచెర్ల పాళెగాడు తిమ్మనాయుని కుమారుడు లక్కభూపతి నాయుడు పాలించేవాడు. ఒక రోజు కాకతీయంగా సంజీవపురం నుంచి కెకె అగ్రహారం వరకు విస్తరించి వున్న పర్వతశ్రేణులకు వేటకు పోయి చూసి అబ్బురపోయారు. తన సామ్రాజ్యంలో శత్రుదుర్భేధ్యమైన దుర్గం నిర్మించాలని తరలించారు. క్రీ.శ.1389 సంవత్సరం సామంత మంత్రి పురోహిత, సేనాని సమేతంగా వచ్చి సప్తసంతానములు కలిగి ఉండే విధంగా కుబేరుని అలకాపురికి ధీటుగా, మహేంద్రుని అమరావతికి సాటిగా నిర్మించారు. సప్త సంతానం అనగా జలదుర్గం, స్థల దుర్గం, గిరిదుర్గం, వన దుర్గం లాంటి వాటితోపాటు చెరువులు, కొలనులు, అగ్రహారం, వనం, దాన, ధర్మాలు పాటించడం, ఈ మేరకు పడమటి వైపు లింగన్న చెరువు, పాత చెరువు తవ్వించి అక్కడ జలదుర్గం, ప్రస్తుతం చియ్యేడు ఎల్లమ్మ ఉన్న ప్రాంతంలో స్థల దుర్గం కొండపైన గిరి దుర్గం, లింగన్న చెరువుకు దక్షణం వైపు వనదుర్గం గిరి దుర్గానికి ఉత్తరవైపు అగ్రహారం, గిరి దుర్గం పాదాల దగ్గర కొలను నిర్మించాడు. లక్కబూపతి నాయుడు శత్రువులను సంహరించి ఆశ్రయులను రక్షించడం దిట్ట, అంచేట వజ్రపంజరి అనే బిరుదు పొందారు. ఈ దుర్గం సాకే వంశం వారి తర్వాత హండే వారు వశపర్చుకున్నారు.

(దుర్గం కోట చరిత్ర చెప్పాల్సింది చాలా ఉంది.. వినాల్సింది మిగిలే ఉంది.. మరొక వ్యాసం రాసుకుందాం..)

చియ్యేడు (1565-1572) స్థల దుర్గంలో జరిగిన సంఘటనల కారణంగా వైష్ణవులు, మరి కొంత మంది లింగప్ప చెరువు దక్షణం ఉన్న వన దుర్గం సమీపంలో మరో అగ్రహారం నిర్మించుకున్నారు. అక్కడే రామప్ప దేవాలయం (ఉమా రామలింగేశ్వర దేవాలయం) పడమటి ముఖంగా నిర్మించారు. నది దక్షిణం నుంచి ఉత్తరం వైపు ప్రవహిస్తున్న దగ్గ శివాలయం పడమటి ముఖంగా ఏర్పాటు చేయడం వాస్తు ధర్మం. రామప్పనాయుడు 101 దేవాలయాలు ఒకే రోజు శంకుస్థాపన చేశారు. అందులో ఇదొకటి కావడంతో స్థానికంగా రామప్ప దేవాలయం అనడం ఆనవాయితీ. ఇక్కడ బ్రాహ్మణ కుటుంభాలకు చెందిన ప్రశస్తి ఉన్నది. రాజగురువులైన శ్రీవైష్ణవులు, పౌరోహితులు కర్ణరికం చేసేవారు ప్రభలురు, సరస్వతి పుత్ర పుట్టపర్తి నారాయాచార్యులు ఇక్కడి శ్రీశైష్ణవ వంశీయుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు కరణం రామచంద్రరావు ఇక్కడి వారే..! ప్రస్తుత చియ్యేడు..!! రామప్ప దేవాలయం దగ్గర నుంచి ఇప్పుడున్న చియ్యేడుకు స్థల మార్పిడి చేశారు. ఈ ప్రాంతంలో బ్రాహ్మణులతోపాటు రైతులు, మరికొన్ని సామాజిక వర్గాలు కురుబ మహ్మ దీయుల లాంటి వర్గాల ప్రస్తావన కూడా ఉంది. చియ్యేడు దుర్గమప్ప కురుబ సామాజిక వర్గానికి చెందిన చిన్నయ్య ముందు మనం చర్చించుకున్న పాత శ్రీవేడులో దుర్గం చిన్నయ్యస్వామిని శీనయ్య స్వామిగా కురుబ సామాజిక వర్గంలో బహుశా బండి వంశస్తుల దైవం చియ్యేడు దర్గమప్ప గుడికట్టుగా పూజిస్తున్నారు. ఈ గుడికట్లకు చాలా ప్రాంతాలలో భక్తులు ఉన్నారు. చిట్రా వంశీయులు ఇక్కడ ఊచకోతకు గురయ్యారు. స్థల దుర్గలో ఉన్న చియ్యేడు ఎల్లమ్మ వీరి కులదైవం. గిరి దుర్గానికి తూర్పు వైపు ఉన్న చెరుకుతోటపల్లి వద్ద బ్రిటీషర్లు పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేశారు. ఒక్క రోజు ఏదో విచారణ కోసం ఇద్దరు పోలీసులు వచ్చారు. చిట్రా వారి మహిళలు పోలీసులను యాలపొద్దుకు వచ్చారు. అంబలి (రాగిగంజి) ఉంది. తాగండి నాయనా..! అని అతిథ్యమిచ్చారు. సదరు పోలీసు అహంకారంగా మీ అంబిలి మా ముడ్డిలి పోయండని ఎగతాళి చేశాడు. దీంతో ఆగ్రహించిన మహిళలు ఇద్దరి పోలీసులను చెట్టుకు తలకిందుల వేలాడదీసి ముడ్డిలో బాగా వేడిగా గంజిని పోయడంతో వారు అనారోగ్యానికి గురై మరణించారు. దీంతో బ్రిటీష్ ప్రభుత్వం చిట్రా వంశీయులను వేటాడి హతమార్చారు. కొంత మంది మారు పేర్లతో చిక్కాల, చిల్లర, చిరుతల అనే పేర్లతో ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. తాడిమర్రి రామప్పనాయుడు వద్ద సేనానిగా పని చేసిన ఆలేటి పెద్దన్న వారసులు కూడా ఉన్నారు.

దస్తగిరి స్వామి దర్గా..! చియ్యేడులో దస్తగిరి స్వామి ఉరుసు (గంధం) ప్రసిద్ధి హాజరట్ షేక్ ఇమామ్ షావలి 40 సంవత్సరాలపాటు కఠోరమైన తపస్సు చేశారు. 1917 సంవత్సరంలో మహ్మదీయ కుటుంబీకులు కందూరి ఉత్సవం చేసుకుంటున్న రోజు తను తనువు చాలిస్తున్నట్లు వారి తెలిపి పైన గ్రద్దను నా ఆత్మ అందుకో వెళ్తోందని చెప్పి ప్రాణాలర్పించారని చెబుతారు. అనంతరం ఆయన చిన్న కుమారుడు మౌలాసాబ్ పీఠం అధిష్టించారు. తర్వాత గఫూర్ సాబ్ పీఠాధిపతిగా ఉన్నారు. అప్పటి నుంచి రంజాన్ పండుగ అయిపోయిన 11 రోజులకు ఘనంగా గంధం నిర్వహిస్తారు. ఈ గ్రామంలో మహ్మదీయులు రెండు తెగలున్నాయి. షేక్, సయ్యద్ వంశీయులు కలరు. సయ్యద్ స్థల దుర్గంలో ఉన్నపుడు గాజులు తయారీ కుటీరపరిశ్రమ ఏర్పాటు చేశారు. ఈ కుటుంబాలు గాజుల వ్యాపారం స్థిరపడ్డారు.

స్వాతంత్ర్య పోరాటంలో.. స్వాతంత్ర్యోధ్యమకాలంలో ఇది జాతీయోధ్యమగ్రామంగా గుర్తింపు పొందినది. ఉద్యమంలోకి మొదటగా మహ్మదీయ సామాజిక వర్గం నుంచి రాబియా అనే మహిళ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. సామాజిక వివక్ష ఉండకూడదని సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఉద్యమ సమయంలో చాలా మంది జైలుకు కూడా వెళ్లారు. ప్రస్తుతం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం, సిండికేట్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. (గ్రామపంచాయితీగా అనంతపురం రూరల్ మండలం, రాప్తాడు నియోజకవర్గంలో ఉన్నది. (సమారం అందించిన ఆర్కియాలజీ శాఖ రైటైర్లు ఉద్యోగి విజయకుమార్, ప్రస్తుతంటిఎ మహేంద్రనాయుడు గారికి ధన్యవాదాలు..! ఈనాడు రిపోర్టర్ మౌలాలి, దుర్గం సర్పంచు రామాంజినేయులు, మీ సేవా బహీర్‌లను మరి ఫోన్లు చేసి విసించాను వారికి ప్రత్యేక ధన్యవాదాలు) దుర్గం కోటలో లక్కబూపతినా యుడు వేయించి శిలా శాసనం ప్రస్తుం సగ భాగమే కనిపిస్తుంది. విజయ కుమార్, వాటి రికార్డు చేసి తుళు బాషా నుంచి శ్రీకృష్ణదేవరాయల విశ్వవిద్యాలయం తెలుగు శాఖ వారి సహకారంతో తెలుగులోకి అనువాదం చేయించారు.

మాట ఇస్తే తప్పేదిలేదు..మడమ తిప్పేదిలేదు

- ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

మసీదు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

ముస్లిం మైనార్టీల సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

వైఎస్ఆర్ సిపి ఏదైనా మాట ఇస్తే తప్పేదిలేదు..మడమ తిప్పేది లేదని ఇది మా పార్టీ నినాదమని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా దానిని అమలు చేసి తీరుతామని ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త శంకర్ నారాయణతో కలిసి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పట్టణ శివారులోని కమ్మ కొట్టాల రోడ్డులో ముస్లిం మైనార్టీల కోసం ప్రభుత్వం కేటాయించిన ఖబరస్తాన్‌లో మసీదు నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. అనంతరం హజరత్‌సయ్యద్ ఖాదర్‌వలి దర్గా మైదానంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింల కోసం 4 శాతం రిజర్వేషన్ కల్పిస్తే ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అదే స్ఫూర్తితో ముస్లింలకు అండగా నిలుస్తున్నారన్నారు. ముస్లిం మైనార్టీల ఇబ్బందులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కోట్ల విలువ చేసే రెండు ఎకరాల స్థలాన్ని ఖబరస్తాన్ కోసం కేటాయించడం జరిగిందన్నారు. అలాగే ఆసరా మసీదు కోసం 15 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో పాటు ఆలూరు రోడ్డులో జామియా ఫంక్షన్ హాల్‌లో ముఖ్యమంత్రి అభివృద్ధి నిధులు 2023 కింద 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు వారి కోసం చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా ముస్లిం మైనార్టీలకు వైసిపి అన్ని వేళలా అండగా వుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. అంతకుముందు ముస్లిం మైనార్టీ పెద్దలు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్‌చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, ముస్లిం ప్రభుత్వం ఖాజీలు రజకపీర్ సాహెబ్, సత్తార్‌సాబ్, ఇమాంలు ఈషుబ్ బాషసాహెబ్, అమీర్‌షారూక్‌సాబ్, ముఫ్తిమన్నాన్‌సాహెబ్, వక్ఫ్‌బోర్డు జిల్లా అధ్యక్షులు అహమ్మద్‌బాష, ముస్లిం మైనార్టీ నాయకులు నూర్‌నిజామీ, ఈద్గా ఫంక్షన్‌హాల్ చైర్మన్ మౌలా, పట్టణ జెసిఎస్ కన్వీనర్ ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ మా లక్ష్యం

-నందమూరి వసుంధర - ఆయన నృత్యాలు మహా అద్భుతం

జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నందమూరి వసుంధర

నృత్యం చేస్తున్న దృశ్యాలు

లేపాక్షి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ నందమూరి కుటుంబం లక్ష్యమని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర పేర్కొన్నారు. తమ కుటుంబం సినీ రంగానికి ఆంకితమైందన్నారు. నందమూరి తారకరామారావు మొదలు ఆయన కుటుంబం పూర్తిగా సినిమాలకే అంకితమైపోయిందన్నారు. ఇందులో భాగంగానే నేటి సమాజంలో అంతరించిపోతున్న ప్రాచీన కళలను పరిరక్షించడానికి ఆయన డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చారిత్రక ప్రసిద్ధి గాంచిన లేపాక్షి వీరభద్రాలయం ప్రాంగణంలో సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శించే విధంగా నందమూరి బాలకృష్ణ కృషి చేయడం జరిగిందన్నారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పరంపర సంస్థ నేతృత్వంలో కావూరి కుటుంబం సాంప్రదాయ నృత్యప్రదర్శనకు ఆలవాలమైందన్నారు. ఆదివారం సాయంత్రం గుడి సంబరాలు కార్యక్రమాల్లో భాగంగా ఆయన డ్యాన్స్ అకాడమీ నృత్యకారులు సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. శివతాండవం, త్యాగయ్య సంకీర్తనలు, అన్నమయ్య సంకీర్తనలకు సంబంధించి పలు సంకీర్తనలకు సాంప్రదాయ నృత్యాలను ఆయన డ్యాన్స్ అకాడమీ సభ్యులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్‌చైర్మన్ రావిలా లక్ష్మి, అంబికా లక్ష్మినారాయణ సతీమణి శ్యామల, టిడిపి కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల కన్వీనర్ జయప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుమోసం చేస్తే జగనన్న అండగా నిలిచాడు

- పేదరిక, కులాలు తేడా లేకుండా సామాజిక విప్లవం, ఆర్థిక విప్లవం తీసుకొచ్చారు జగనన్న - నేను ఎమ్మెల్యే అయిన తర్వాత రాప్తాడు నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణం ఉంది - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెక్కును అందజేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

కార్యక్రమానికి హాజరైన ప్రజలు

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా పేద ధనిక కులాల తేడా లేకుండా సామాజిక విప్లవం ఆర్థిక విప్లవం తీసుకొచ్చింది మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో అలివిగాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ ఒక్క హామీని అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేస్తే.. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి జగనన్న అండగా నిలిచాడని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని బసం పల్లి గ్రామంలో ఆదివారం వైఎస్ఆర్‌సిపి ఆసరా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్‌సిపి హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శాంతమ్మతో కలిసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగనన్న వచ్చినప్పటి నుంచి ఈ రోజు వరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా 125 సార్లు బటన్ నొక్కి 2.53 లక్షల కోట్లు అక్క చెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. రాష్ట్రంలో 31 లక్షల మంది మహిళలకు ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. ఇది దేశ వ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీసిందన్నారు. దేశంలో 2 కోట్ల ఇళ్లు కట్టాలని ప్రధానమంత్రి మోది నిర్ణయిస్తే అందులో 22 లక్షల ఇళ్లను మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్మిస్తున్నారన్నారు. దేశంలో పదోవంతు మంజూరు మన జగనన్న తెచ్చుకున్నారన్నారు. లక్షలాది రూపాయల విలువైన ఆస్తులను అక్క చెల్లెమ్మలకు ఇచ్చారు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేనాటికి రాష్ట్రంలో పెద్ద అప్పులు లేవు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడింది. 40వేల కోట్లు మాత్రమే అప్పులుండేవి. అలాంటిది చంద్రబాబు 2.50 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఈ డబ్బులతో ఏమి చేశారు.? అమ్మఒడి ఇచ్చాడా..? చేయూత ఇచ్చాడా..? ఆసరా ఇచ్చాడా..? 3 వేల పింఛన్ ఇచ్చాడా..? పోనీ ద్వాక్రా రుణాలు మాఫీ చేశాడా..? పోనీ స్థలాలను కొనుగోలు చేసి ఇంత పెద్ద ఎత్తున ఇంటి పట్టాలు ఇచ్చాడా..? మరి ఆ డబ్బులనీన ఎక్కడికి పోయాయి..? కాకులు ఎత్తుకు పోయాయా..? ఒకసారి ఆలోచించండని అన్నారు. అదే జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల పేరుతో పేద, బడుగు, బలహీన వర్గాల మహిళల ఖాతాల్లోకి 2.55 లోల కోట్లు జమా చేశారన్నారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత రాప్తాడు నియోజక వర్గంలో ప్రశాంతమైన వాతావరణం ఉంది. రాప్తాడు నియోజక వర్గంలో 17వేల ఇళ్లను మంజూరు చేశాం. అవన్నీ వివిధ దశల నిర్మాణాల్లో ఉన్నాయి. అనంతపురం రూరల్ మండలానికి అత్యధికంగా 5200 ఇళ్లు ఇచ్చామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు తరలివచ్చి సిద్ధం సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నర్సిరెడ్డి, ఎంపిపి మజ్జిగ అంజిలి, జడ్పిటిసి మెట్టు గోవిందరెడ్డి, వైస్ ఎంపిపిలు, ఎంపిటి సిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారథులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, ప్యాదిండి నరసింహారెడ్డి, ఎర్రోళ్లపల్లి నారాయణస్వామి, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న చేస్తున్న ఆర్థిక సహాయంతో మహిళల సమస్యలన్ని తీరాయి....ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి

మాట్లాడుతున్న ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త:

నాలుగున్నర సంవత్సరాలుగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వాక్రా మహిళలకు చేస్తున్న ఆర్థిక సహాయంతో మహిళల కష్టాలన్ని, సమస్యలన్ని తీరిపోయ్యాయని ఏపిఐఐసి ఛైర్మెన్, రాయదుర్గం వైకాపా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాలుగవ విడత ఆసరా పంపిణీ కార్యక్రమానికి మెట్టు గోవిందరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో చంద్రబాబు నాయుడు చెప్పిన అప్పుడ్డాలను నమ్మవందంటూ జగన్‌మోహన్‌రెడ్డికే ఓటువేసి ఆదరించాలని, జగన్‌మోహన్‌రెడ్డి గెలిస్తేనే సంక్షేమ పథకాలు అన్ని అందుతాయని పేర్కొన్నారు. చంద్రబాబు గతంలో మహిళలకు ఇచ్చిన హామీలన్ని పక్కకు పెట్టి కేవలం పసుపుకుంకుమతో సరి పెట్టుకున్నారని ఆయన అన్నారు. మహిళలకు ఇచ్చే ఆర్థిక సౌలభ్యంతో వారి జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు రుణమాఫీ చేశారన్నారు. ఈ సందర్భంగా రాయదుర్గం పట్టణం, రాయ దుర్గం రూరల్ ద్వాక్రా సంఘాలల్లో ఉన్న 14వేల మందికి రూ.20కోట్ల చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ శిల్ప, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గౌని ఉపేంద్రరెడ్డి, కౌన్సిలర్లు, జడ్పిటిసిలు, సర్పంచులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారం శాస్వతం కాదు... అందరూ మాజీలు కావాల్సిందే... ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు

రాయదుర్గం, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త:

అధికారం శాస్వతం కాదని ప్రతిఒక్కరూ మాజీలు కావాల్సిందేనని రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ప్రభుత్వం ద్వాక్రా మహిళలకు అందిస్తున్న నాలుగవ విడత ఆసరా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశమే ఎమ్మెల్యేగా నా చివరి సమావేశం కావచ్చున్నారు. రాయదుర్గం పట్టణంలో దాదాపు 90శాతం ఇళ్లకు ప్రత్యక్షంగా వెళ్లి మాట్లాడటం జరిగిందన్నారు. ప్రజలు కట్టిన పన్నులతోనే సంక్షేమం కానీ, అభివృద్ధి కానీ జరుగుతాయని నేను అన్నాను దీన్నే జగన్ సొంత డబ్బులతో చేయలేదని నేను అన్నట్లు వక్రీకరించడం సరికదన్నారు. ఈ మాటలతో ఊరుకున్న మనిషిని రెచ్చగొట్టి నిస్టూరంగా మాట్లాడటం తగదన్నారు. పట్టణంలో అనేక కళ్యాణమంటపాల నిర్మాణాలకు నా సొంత డబ్బులు రూ.5 లక్షలు చెప్పున విరాళాలు అందించామన్నారు. ఏడు వేల మందికి పెళ్ళిళ్లు చేశానని, కంటి ఆపరేషన్లు కూడా సొంత డబ్బుతోనే చేయించానన్నారు. కరోనా సమయంలో ఆసుపత్రుల్లో కూడా భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. ఓడినా కూడా రాయదుర్గంలోనే ఉంటూ ప్రజలకు సేవచేస్తానని అన్నారు. అధికారం ఎవరికి శాస్వతం కాదని, నేను మాజీ అయినా రాయదుర్గంలోనే అందుబాటులో ఉన్నానన్నారు. నేను ఎవరో గుర్తు పట్టండి అని నాకు అడగాల్సిన అవసరం రాదన్నారు. ఆ భగవంతుని దయ వల్ల రాయదుర్గం ప్రజల ఆశీస్సుల వల్ల నన్ను మూడు సార్లు ఎమ్మెల్యేగా చేశారని, నా ప్రాణం ఉన్నంతవరకు రాయదుర్గం ప్రజలకు సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

జిల్లా ఛాంపియన్ జట్టును అభినందిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

98 డిఎస్‌సికి చెందిన ఉపాధ్యాయులు తమ ఉద్యోగ పదవీ విరమణ వయస్సు 62 యేళ్ళకు పెంచాలని అందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని పలువురు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి విన్నవించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పలువురు పాధ్యాయులు ఆనకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాటాల్డఉతూ, ముఖ్యమంత్రి దృష్టికి తమసమస్యలను తీసుకెళ్ళి తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.

వాలీబాల్ విజేత జట్టును అభినందించిన ఎమ్మెల్యే

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో విజయం సాధించిన ఎనుములపల్లికి చెందిన క్రీడాకారులను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అభినందించారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయం నందు వాలీబాల్ జిల్లా ఛాంపియన్‌షిప్ సాధించిన జట్టును అభినందించి రాష్ట్ర స్థాయిలో కూడా జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టుకు తగిన పరికరాలను కూడా అందించి ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

'టీ' గ్లాసుతో వెళ్ళి మీ ఓట్లను కొల్లగొడతాం... గుర్తుంచుకో...!!!

గాజు గ్లాసని తక్కువగా చూడకు జగన్ - ఇంటికి వెళ్ళేందుకు 'సిద్ధం'గా ఉండు - ధర్మవరం జనసేనాని చిలకం మధు హెచ్చరిక

చిలకం మధుసూధనరెడ్డి

ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

సామాన్యుని నుండి ఉన్నతుని వరకూ ఇష్టంగా వినియోగించే గాజు గ్లాసును తక్కువ చేసి చూడకు.... నీకు నచ్చిన ఆ టీ గ్లాసుతోనే ప్రజల్లోకి వెళ్ళి మీ ఓట్లను కొల్లగొట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. నీకు బుద్ధిచెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇక ఇంటికి వెళ్ళేందుకు నీవు సిద్ధంగా ఉండు.... గ్లాసుడు టీ పంపిస్థాము... తాగి బుద్ధితెచ్చుకో... పదవి పోగానే జైలుకు పోయేందుకు కూడా సిద్ధం అవ్వాలని ధర్మవరం జనసేనాని చిలకం మధుసూధనరెడ్డి వైసిపి అధినేత, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి సూచించారు. గ్లాసుతో వచ్చి ప్రజల రక్తం తాగుతారని ముఖ్యమంత్రి దెందులూరు సభలో విమర్శించడాన్ని జనసేన పార్టీ సీరియస్‌గా తీసుకుంది. ఇందులో భాగంగా ఆదివారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూధనరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన విమర్శలను తిప్పికొట్టారు. జనసేన-తెలుగు దేశం పార్టీలకు జనంలో లభిస్తున్న ఆదరణకు బెదరి అభద్రతాభావంతో స్థాయిని మరచి జగన్ మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. జగన్ సభలకు 'సిద్ధం' అనే పేరుకు బదులు 'పలాయనం' అన్నపేరు సరిపోతుందని ఆయన ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్‌ను, చంద్రబాబునాయుడులతో పాటు పాత్రికేయులను తిట్టేందుకే జగన్ సభలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. వారిని తిట్టని సభ అంటూ లేదని ఆయన దుయ్యబట్టారు. చిన్నా..పెద్ద అన్న తేడా తెలియని జగన్‌కు తల్లి, చెల్లిలను దూరం చేసుకున్నారని ఆయన విమర్శించారు. జగన్‌కు కుటుంబ సభ్యులు దూరం అయ్యారంటే ఇక ప్రజలు జగన్‌ను దూరం పెట్టేందుకు సిద్ధం అవుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. సొంత చెల్లిని వ్యక్తిగత దూషణలు చేసిన వైసిపి నాయకులను కట్టడి చేయకపోగా తన మాటల ద్వారా మరింత ప్రోత్సాహం ఇస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో తప్పుడు కూతలు కూసి అధికారంలోకి వచ్చావని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. అర్జునుడు, శ్రీకృష్ణుడులతో తనను పోల్చుకుంటున్న జగన్ చరిత్ర హీనుడన్నారు. అర్జునుడు, శ్రీకృష్ణుడు రాజ్య పాలన చేయలేన్న విషయం జగన్‌కు తెలియకపోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు.